క్వీన్ మేరీస్ స్కూల్లో ఇంటర్ షిప్ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ప్రభుత్వ క్వీన్ మేరీస్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ప్రభుత్వ క్వీన్ మేరీస్ బాలికోన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థినిలకు వృతి విద్య కోర్సు (ఐటి/ఐటీఈయస్) కు సంబంధించి సమగ్ర శిక్ష అధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు వృత్తి విద్య భవిష్యత్తులో చాలా అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులైన వి జోగేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఈ ఇంటర్న్‌షిప్ నిర్వహించ బడినది. దీనికి ముఖ్యంగా విశాఖ జిసిడివో ఖలేషా బేగం, విశాఖ డిస్ట్రిక్ట్ ఒకేషనల్ కోఆర్డినేటర్ రిషి వచ్చి పర్యవేక్షణ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వృత్తి విద్య కోర్సు పూర్తిచేసి ఈ ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు త్వరగా ఉన్నత స్థాయికి వెళ్తారని ప్రశంసించారు. అలాగే ఒకేషనల్ ట్రైనర్ ఆర్.సంధ్య పాల్గొని ప్రతి రోజు పిల్లలకు గైడెన్స్ ఇస్తున్నారు.

అవిశ్వాసంలో సీపీఐ, సీపీఎం పాల్గొనవు

జిల్లా కార్యదర్శులు పైడిరాజు, జగ్గునాయుడు, సీపీఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు, చిత్రంలో పైడిరాజు, స్టాలిన్

విశాలాంధ్ర-విశాఖ : మేయర్, ఉప మేయర్ లపై జరిగే అవిశ్వాస తీర్మాన సమావేశాల్లో, ఓటింగ్‌లో సీపీఐ, సీపీఎం కార్పొరేటర్‌లు పాల్గొనరని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏజే స్టాలిన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీతో కలిసి కూటమిగా కొనసాగటం రాష్ట్రానికి తీవ్ర నష్టమన్నారు. కూటమిని అడ్డుపెట్టుకొని ప్రశాంతతకు మారుపేరైన విశాఖలో మత వైషమ్యాలు సృష్టించి, ప్రజల మధ్య విభజనకు, ఘర్షణలకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. వైసీపీ పాలనలో విశాఖను లూటీ చేశారన్నారు. ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను తీసుకురావడం, ప్రతి ఏటా 15శాతం ఆస్తి పన్ను పెంచే విధానాన్ని అమలు చేయడం, చెత్తపై యూజర్ ఛార్జీలు, పౌర సేవలను ప్రైవేట్‌కి ధారాదత్తం చేయడంతో పాటు జీవీఎంసీని పూర్తిగా అవినీతిమయం చేశారన్నారు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా నిస్సిగ్గుగా పార్టీలు మారటం, లక్షల రూపాయలతో కార్పొరేటర్లను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో పాటు వైసీపీ కొనుగోలుచేయడం నీతి బాహ్యమైన చర్యగా అభివర్ణించారు. తమ కార్పొరేటర్లను కాపాడుకోవడం కోసం ఈ పార్టీలు విదేశీ టూర్లకు తీసుకెళ్లటం, విలాసాల కోసం గత 20 రోజుల నుండి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రాజకీయ విలువలను నిలువునా పాతరేశాయన్నారు. విలువలు లేని ఈ పార్టీలు, పదవులకై, డబ్బుకోసం, స్వలాభం కోసం ఏ స్థాయికైనా దిగజారుతున్నా యన్నారు. వైసీపీ తీసుకొచ్చిన ఆస్తి పన్ను విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి ఇప్పుడు అదే విధానాన్ని కొనసాగించడం కూటమికి సిగ్గుచేటన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ రంగంలో విలక్షణమైన విలువలకు కట్టుబడి, నీతి, నిజాయితీ, నిస్వార్థంగా, నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ అవినీతి, రాజకీయ క్రీడలో పాల్గొనవని, ఏ పార్టీని బలపర్చవని తెలిపారు.

ఉమ్మడి పీజీ సెట్ ను తక్షణమే రద్దు చేయాలి

ప్రైవేట్ పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ను ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు బృందం మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల శిక్షణ కరపత్రం ఆయనకు అందజేశారు. విద్యార్థుల సమస్యలను రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విద్యా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 26,27,28 తేదీలలో(మూడు రోజుల) పాటు కడవ జిల్లాలో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి అవగాహన పెంపొందించుకొని ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం చేయడానికి వివిధ రూపాలలో శాంతియుత ఆందో ళన కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉమ్మడి పీజీ సెట్ ను రద్దు చేయాలని అలాగే ఇచ్చిన మాట ప్రకారం ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థులకు చదువు అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఆయా కళాశాలలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర యూనివర్సిటీ విభాగ అధ్యక్షుడు నెహేమియ ,కార్యదర్శి జెట్టి. అభిషేక్, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఏపీ ఎస్సి పిసిఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు విశాఖపట్నం జిల్లాలో ప్రతిభ కనబర్చిన 5-18 ఏళ్ళు(31 జూలై,2025 లోపు)వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు,మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సామాజికసేవ, సాంకేతికపరిజ్ఞానం, విద్య,ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు,కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు,నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జులై 31 తేదీ లోపుగా ఈ వెబ్సైట్.%ట్ట్రజూ:/ఖఖుతీఎం.ద్రశీజ.అఅ% ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు,కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి,ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2026,జనవరిలో దేశ రాష్ట్రపతి చేతులు మీదుగా బహుమతితో పాటు,ప్రశంసా పత్రాన్ని,జ్ఞాపికను అందజేయనున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రతిభగల ఆయా రంగాలబాలలను వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసిఆర్) రాష్ట్రంలోని వివిధ శాఖల ద్వారా వీటిపై విరివిగా అవగాహనా ఈ కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు,నిర్వహించి ఆంధ్ర రాష్ట్ర బాలల ప్రతిభా,పాటవాలు దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టాలని తమ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

పురుషోత్తపురం పైడిమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు.

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95 వ వార్డు పురుషోత్తపురం ప్రజల ఆరాధ్యదైవం శ్రీ బొర్రా పైడిమంబ పండుగ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెందుర్తి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షుడు శ్రీను యాదవ్ ఆహ్వానం మేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, 94 వార్డు టిడిపి అధ్యక్షులు గంటల దివాకర్, 95 వ వార్డు టిడిపి అధ్యక్షులు దాట్ల మధు, పెందుర్తి మండల టిడిపి అధ్యక్షులు కరక దేముడు, జనసేన నాయకులు లక్కీ గోవింద్, పురుషోత్తపురం టిడిపి నాయకులు కొరాడ శ్రీను, నమ్మిన అశోక్, దాకరపు కృష్ణ, బి.కృష్ణ, దాలిరాజు, నాగరాజు, రాజేశ్ తదితరులు వేదుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మానం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-అనందపురం: ఆనందపురం మండలంలో తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసిన మహిళా రైతులను మంగళవారం ప్రకృతి వ్యవసాయ అధికారులు స్థానిక నాయకులు సన్మానించారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించారు. తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలు సాగుతో మొదలు పెట్టి 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ సాగుచేసి అధిక దిగుబడులు సాధించిన ఇద్దరు రైతులు చందల కృష్ణమ్మ సిరిపురం నరసమ్మ లను అధికారులు గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు గా అవార్డు తీసుకున్న కృష్ణమ్మ పీఎండీఎస్ వలన మరియు ఏటీఎం మోడల్ వెయ్యడం వలన 20 సెంట్లు లో 40000 రూపాయలు సాధించానన్నారు. మాజీ సర్పంచ్ మజ్జి వెంకట రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గ్రామంలో మరింత ముందుకు తీసుకొని వెళ్ళడంలో తమ వంతు కృషి చేస్తానన్నారు. టిడిపి నాయకులు తాట్రాజు అప్పారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక రేట్లు ఉన్నాయన్నారు. బహుళ పంటలను రైతులు సాగుచేయాలని సూచించారు. పంచాయితీ సెక్రటరీ ధనుంజయ్ రావు గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేయడం వలన రైతుకు ఆదాయం తో పాటు భూమి కూడా ఆరోగ్యం కూడా కలుగుతుందని పెట్టుబడి రైతులకు తగ్గుతుందన్నారు. .జిల్లా ఎన్ఎఫ్ఏ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ పీఎండీఎస్ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గ్రామంలో ఏ విధంగా చేస్తామో మొదలగు అంశాలు పై అవగాహన రైతులకు కల్పించారు. ఈ

ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి గత ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)"కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయ మైన ఉత్పత్తుల రూపంలోకి మార్చి మంగళవారం తేది: 15-04-2025న నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అబ్బురపరిచింది. విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండింగ్ పద్ధతులు ఉపయోగించి ఇనుము, ప్లాస్టిక్‌లు మరియు చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 160 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 50 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. అగ్ని ప్రమాధాలలో రక్షించే రోబోట్, అందులకు మార్గం చూపించే పరికరాలు, దివ్యాంగులకు ఉపకరించే అధునాతన వీల్‌చైర్, ఆకర్షణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనల పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమోనా, నదులలో వ్యర్థాలను శుభ్రపరిచే యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తమ కోర్సులో అభ్యసించిన అంశాల ఆధారంగా సెన్సార్‌లు, మోటార్‌లు, మైక్రోకంట్రోలర్‌లను తప్పనిసరిగా ఉపయోగిస్తూ అవసరమైన చోట 3డి ప్రింటింగ్ ద్వారా తమ సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. అత్యుత్తమ నమూనాలను ఎంపిక చేసి నగద బహుమతి మరియు సర్టిఫికేట్‌లు అందజేశారు. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా ఈ వైజ్ఞానక ప్రదర్శనకు హాజరై విద్యా ర్థులను అభినందించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణ శేఖరన్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేం ద్రప్రసాద్, గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్ట్ అథారిటీలో ఘనంగా నేషనల్ ఫైర్ సర్వీస్ డే వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: నేషనల్ ఫైర్ సర్వీస్ డే వారోత్సవాలను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, కేంద్ర అగ్నిమాపక స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. అగ్నిప్రమాదాలలో ప్రాణ త్యాగం చేసిన వీర ఫైర్‌మెన్‌కు స్మారక చిహ్నంగా, శిలాఫలకానికి చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు పుష్పాంజలి ఘటించి, పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫైర్ ఎక్విప్‌మెంట్ మరియు ఫోటో ప్రదర్శనలను చైర్ పర్సన్ తిలకించారు. అనంతరం వారోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ అత్యంత అవశ్యకం అని చైర్ పర్సన్ వెల్లడించారు. ప్రమాద సమయాలలో అగ్నిమాపక విభాగం తక్షణం స్పందించి తీసుకున్న చర్యలు అభినంద నీయమని ప్రశంసించారు. ప్రమాదకర సరుకు నిర్వహణలో తీసుకోవలసిన అగ్నిసురక్షా జాగ్రత్తలపై పాంఫ్లెట్లను విడుదల చేసి పంపిణీచేశారు. గత ఏడాది పోర్టు పరిధిలో 5 అగ్ని ప్రమాదాలు, నగరంలో 2 అగ్నిప్రమాదాలు జరుగగా తక్షణమే స్పందిం చినట్లు ఫైర్ ఆఫీసర్ కే కుమార్ రాజు తెలిపారు. ఈ ఏడాది థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిసురక్షా కార్యక్రమాల్లో పాల్గొన్న సిబ్బందికి చైర్ పర్సన్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్ దూబే ముఖ్య విజిలెన్స్ అధికారి పి.ఎస్.ఎల్. స్వామి, డిప్యూటీ కన్జర్వేటర్ కెప్టెన్ టి. శ్రీనివాస్, విభాగాధిపతులు పాల్గొన్నారు. పోర్ట్ కార్యదర్శి టి. వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు విడుదల చేశారు

శీ పెంటమాంబ పండుగల్లో ఘటలా ఊరేగింపు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: ఉక్కు నిర్వాశిత కాలనీ పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ పండుగల్లో భాగంగా చివరి రోజు శ్రీ కుంచుమాంబ పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. మొదటిగా అమ్మవారి పూజర్లు ఘటాలు నెల్లిముక్కు పురవిధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పండుగ ఘటలా ఊరేగింపు లో చంటి పిల్లలకు అమ్మవారి పూజర్లు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు దొడ్డి పెద్దలు, నెల్లిముక్కు యువజన సంఘము సభ్యులు, ఆలయం కమిటీ సభ్యులు మాట్లాడుతు శ్రీ పెంటమాంబ జాతరను జయప్రదం చేసిన భక్తులందరికి ధన్యవాదములు తెలియజేసారు. ఎన్నడూ కనివిని ఎరగని రీతిలో పండుగలు వైభవంగా జరిగాయన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, పత్రిక విలేకరులకు, విఎంసి అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

భార్య,బిడ్డను భర్తకు అప్పగించిన పోలీసులు

విశాలాంధ్ర-పెందుర్తి : ఈనెల 14న ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళను, ఏడు నెలల బిడ్డను పెందుర్తి పోలీసులు గుర్తించి ఆమె భర్తకు అప్పగించారు. సిఐ కెవి సతీష్ కుమార్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన సుమారు 30 సంవత్సరాల వయస్సు గల మహిళ, తన ఏడునెలల ఆడ శిశువుతో కలిసి ఇంటి నుండి ఎటువంటి సమాచారం లేకుండా బయటకు వెళ్లిపోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు ఆధారంగా ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, సాంకేతిక ఆధారాలు (సీసీ కెమెరా ఫుటేజీ, మొబైల్ ట్రాకింగ్ మొదలైనవి) విశ్వసనీయ సమాచారం ఆధారంగా చర్యలు తీసుకొని, తప్పిపోయిన మహిళను, ఆమె కుమార్తెను కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు నగరంలో సురక్షితంగా ట్రేస్ చేయగలిగారు. తరువాత సంబంధిత న్యాయపరమైన విధానాలు పూర్తి చేసి మహిళను, ఆమె కుమార్తెను తీసుకొచ్చి భర్తకు అప్పగించారు. ఈ ఘటనలో వేగంగా స్పందించి సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా తల్లీ-కూతుళ్లను సురక్షితంగా ట్రేస్ చేసిన పెందుర్తి పోలీసులను మహిళ కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

పోషన్ పక్వాడ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి సెక్టార్ పరిధిలోని నల్లక్వారీ 1, 2 అంగన్వాడీ కేంద్రాలలో మంగళ వారం సెక్టార్ సూపర్వైజర్ వి.వి. గీతాలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. మొదట 1000 రోజులు సంరక్షణ ఆహారంలో వైవిద్యం కేవలం తల్లిపాలపై దృష్టిని సారించడం తదితర విషయాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఈనెల 22 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గీతాలక్ష్మితో పాటు సచివాలయం ఏఎన్ఎంలు ఏ.గాయత్రి దేవి, కె.రూపా, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.వరలక్ష్మి, బి.భవానీ, ఆశావర్కర్లు ఉమా, పద్మ, గర్భతులు బాలింతలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

జడ్పీ సీఈవో నారాయణమూర్తి

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: విశాఖ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 16 బుధవారం ఉదయం 10.30 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగనున్నదని జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, విశాఖపట్నం సమావేశ మందిరం నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, అహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. కోరారు.

జియో సింథటిక్ పై నేడు సదస్సు

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ, మక్కాఫెర్రి సంస్థలు సంయుక్తంగా ఒకరోజు సదస్సును బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సదస్సు సమన్వయకర్త ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏ.యూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో చనర్చర్ ద నేషన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ విత్ సస్టైనబుల్ జియోసింథటిక్ సొల్యూషన్స్‌ఎ అనే అంశంపై ఈ సదస్సు జరుగుతుంది. విద్యాసంస్థలు, పరిశ్రమలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. నిర్మాణ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై మక్కాఫెర్రి సంస్థ ప్రతినిధులు, ఏ.యూ సివిల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, నిపుణులు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారు.

మోటారు సైకిళ్ళ దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-పెందుర్తి: విశాఖపట్నం సిటీ పరిధిలో మోటారు సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్న అంపోలు కిషోర్ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు క్రైమ్ డిసిపి లతా మాధురి తెలియజేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏడిసి పి మోహన్, ఏసిపి లక్ష్మణ్ తదితరులతో కలిసి దొంగతనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. సిటీ పరిధిలోని పెందుర్తి, గోపాలపట్నం, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, ఆనందపురం తదితరచోట్ల కిషోర్ కుమార్ 20 మోటార్ సైకిళ్లను దొంగలించి, ఒడిస్సా రాష్ట్రం రాయగడలో విక్రయించారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పెందుర్తి ఎస్ఐ సూరిబాబు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి నిందితున్ని చాకచక్యంగా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అలాగే దొంగ మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసిన ఒడిస్సా వాసులను కూడా అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన సిబ్బందిని సిటీ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించినట్లు డీసీపీ తెలియజేశారు.

ఇంటర్మీడియట్ లో మెరిసిన బిపి కల్లాల విద్యార్థులు

విశాలాంధ్ర-ఆనందపురం: ఇంటర్మీడియట్ ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం శ్రీ చైతన్య కళాశాలలో బైపిసి చదువుతున్న కర్రు లోహిత్ 940/1000 మార్కులు సాధించారు. అలాగే తిరుమల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న దొంతల. శశివల్లిక ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 460/475 మార్కులు సాధించారు. విద్యార్థులు అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ బొర్రమాంబ ఉత్సవాల్లో బలిరెడ్డికి సత్కారం

విశాలాంధ్ర-గాజువాక : జీవీఎంసీ 85 వార్డ్ గొన్నవానిపాలెం లో వేప చెట్టు వద్ద బొర్రమాంబ ఉత్సవం సందర్భంగా ఏడిసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అమ్మ వారిని దర్శించుకున్న అనంతరం ఆ గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకురాలు గొన్న రమాదేవి మాట్లాడుతూ బలిరెడ్డి సత్యనారాయణ రాజకీయాలతీతంగా అందర్నీ కలుపుకొని సమస్యలపై పోరాటం చేస్తుంటారు ఆయన ఇంకా ఆరోగ్యంగా ఉంటూ సమస్యలు పరిష్కా రానికై కృషి చేయుటకు శ్రీ బొర్రమాంబ తల్లి ఆశీస్సులు కలుగజేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధి గుమ్మల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇల్లపు శ్రీను గొన్న శ్రీను గొన్న బొర్రాయినాయుడు ఉరిటి నారాయణరావు గొన్న నూకరాజు కసిపల్లి శ్రీనివాసరావు, మహిళలు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

మెట్టమీద పాలెంలో గుడి వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ మెట్టమీదపాలెం గ్రామంలో గల శివాలయం శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర మరియు వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరానన రాజబాబు, ఆలయ ధర్మకర్త నాగోతు పెంటరావు, ఆనందపురం జనసేన మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, నాగోతు శ్రీను, రాంపల్లి సురేష్, ఆనంద్, ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర
పేజీ : 2
విశాఖపట్నం
బుధవారం 16, ఏప్రిల్, 2025

సమసమాజ స్థాపనే అంబేద్కర్ ఆశయం

రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. అంబేద్కర్ 134 వి జయంతి సందర్భంగా ంబేద్కర్ భవన్లో జరిగిన బహిరంగ సభలు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాధికారం వుంటేనే సామాజిక, ఆర్థిక న్యాయం కలుగుతుందని, రాజ్యాధికారం అంబేద్కర్ ఇచ్చిన వరం అన్నారు.రాజకీయంగా ఎదుగేందుకు ప్రతిఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. దళితులను ప్రభుత్వాలు అణగదొక్కాలని చూస్తున్నాయని, బిజెపి మనుధర్మాన్ని అమలు చేయాలని చూస్తుందని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచన పరులకు సామాజిక స్పృహ కలిగివుండాలని,పేద ప్రజల ప్రగతి కోసం బతికినంత కాలం కృషి నేను చేస్తాను అన్నారు. సిఎస్ ఆర్ ఫండ్ తో భవనం మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఏఎంఎస్ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్పిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ జి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాధించాలంటే అందరి సహకారం కావాలి, పది మందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్. గగారిన్ మాట్లాడుతూ అంబేద్కర్ మనకు ఇచ్చిన వరం స్వేచ్ఛ సమానత్వం అన్నారు. ఏఎంసీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ జె.వి మాట్లాడుతూ మనుషుల మధ్య అడ్డుగోడలు తొలగించాలని అంబేద్కర్ ఆశించారు అన్నారు.అంబేద్కర్ భవనాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ వి.చిట్టిబాబు, కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ జి. అర్జున, డాక్టర్ మాటూరి శ్రీనివాసరావు బౌద్ధ సంఘాల సమాఖ్య ఉపాసక గొంది నవీన్, విశాఖ బి.సి. సంఘాల సమాఖ్య పొన్నాడ మోహనరావు, పూడి మల్లేష్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ,, న్యాయవాది ఐఎం అహ్మద్, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ కమిటీ అధ్యక్షులు బయ్యే మల్లయ్య పాల్గొని ప్రసం గించారు. అంతకు ముందు ఎల్ఐసి కూడలి లోని అంబేద్కర్ విగ్రహం నుంచి అంబేద్కర్ భవనం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గార సత్యనారాయణ, కోశాధికారి, ఉపాధ్యక్షులు మద్ది అప్పలకొండ, అలమండ ప్రసాద్, వతివాడ రాంబాబు, సంయుక్త కార్యదర్శి పాల్గొన్నారు. అతిధు లను మెమెంటోలతో సత్కరించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి

విశాలాంధ్ర-మల్కాపురం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో మంగళవారం జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ సేవలు ఆదర్శప్రాయం అని ఆమె అన్నారు. నిరంతర విద్యార్థిగా ఎన్నో పుస్తకాలను చదివి, ప్రపంచ మేధావిగా ప్రసిద్ధికెక్కిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినం విజ్ఞాన దినోత్సవంలి గా జరుపుకోవడం ఎంతైనా సముచితం అని అన్నారు. సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరివాడు అని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కీర్తించారు. అంబేద్కర్ జీవితంపై అనేక విషయాలను ఆమె సవివరంగా తెలియజేశారు. సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కాస్లిన్, అర్థశాస్త్ర అధ్యాపకుడు .బి.పి. రాజు, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై .అనసూయా దేవి, మల్కాపురం శాఖ గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయాధికారిణి శ్రీమతి శిరీష తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు,పెద్దసంఖ్యలో విద్యార్థి నులు, జాతీయ సేవా పథక కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితంపై, మరియు ఆయన సేవలపై నిర్వహించిన క్విజ్ లోని విజేతలకు డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి బహుమతులను అందజేశారు.

అందుబాటులోకి సామ్‌సంగ్ హెచ్ఆర్ఎం సాధనం

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ తన హెూమ్ అప్లియెన్సెస్ రిమోట్ మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం) సాధనాన్ని ప్రారంభించింది. ఇది సేవా నిరీక్షణ సమయాలను గణనీయంగా తగ్గించి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే తదుపరి తరం రిమోట్ డయాగ్నసిస్, ట్రబుల్ షూటింగ్ పరిష్కారం అని సామ్‌సంగ్ ఇండియా కస్టమర్ విభాగ హెడ్ సునీల్ కుటిన్హా అన్నారు. ఏఐ ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్స్, ట్ర ట్రబుల్ షూటింగ్ శక్తిని ఉపయోగిం చుకోవడం ద్వారా, సామ్‌సంగ్ సాంకేతిక నిపుణులు ఇప్పుడు సమస్యలను వేగంగా పరిష్కరించగలరన్నారు. ఇంటి సందర్శనల అవసరాన్ని తగ్గించ గలరని, ఈ వినూత్న సాంకేతికత వేగవంతమైన పరిష్కారాలు, తగ్గిన డౌన్‌టైమ్‌తో కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా పరిశ్రమకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందన్నారు.

కేఎఫ్‌సీ ఇండియా నుంచి సరికొత్త సాసీ పాప్‌కార్న్

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశంలోని అతిపెద్ద జెన్‌జీ యూట్యూబర్ క్యారీమినాటితో కేఎఫ్‌సీ ఇండియా తొలిసారి భాగస్వామ్యంతో సరికొత్త మెనూను అందుబాటులోకి తీసుకువచ్చింది. అపూర్వమైన ఆవిష్కరణలో క్యారీమినాటి (అకా అజే నగర్) కలిసి కేఎఫ్‌సీ ఇండియా అత్యుత్తమ, ఫింగర్ లికింగ్ చక్కని సాసీ పాప్‌కార్న్‌ను విడుదల చేసింది. కేఎఫ్‌సీ కిచెన్‌లలోకి తొలిసారిగా, జెన్‌జీ ఐకాన్ ప్రవేశిస్తోంది. ప్రస్తుతం 67 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్న క్యారీమినాటి ఉత్పత్తికి తన పేరును మాత్రమే ఇవ్వలేదు - అతను తన ట్రేడ్‌మార్క్ సాసీనెస్, తన సొంత అభిరుచిని (అక్షరాలా) కేఎఫ్‌సీ కిచెన్‌లోకి తీసుకువచ్చారు. ఫలితం ఇంటర్నెట్ తరం కోసం తయారుచేసిన స్నాక్. ఇంటర్నెట్‌లో అత్యంత ఇష్టమైనది అందుబాటులోకి వచ్చింది. సాసీ, క్రంచీ, సౌకర్యవంతమైన, నూటిగా ఎపిక్ కే ఎఫ్సీ క్యారీమినాటి ఉంది.

టాబ్లెట్స్ కు స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాంను విస్తరించిన అమేజాన్ ఇండియా

విశాలాంధ్ర-విశాఖపట్నం ల్యాప్ టాప్ శ్రేణిలో సాధించిన ఘన విజయం తరువాత అమేజాన్ ఇండియా తమ స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాంను టాబ్లెట్స్ కు విస్తరించిన విషయం ఈ రోజు ప్రకటించింది. నిర్దిష్టమైన కస్టమర్ అవస రాలు మరియు వాడకం ప్రాధాన్యతలు ఆధారంగా నిపుణులు కూర్పు చేసిన సిఫారసుల ద్వారా ప్రోగ్రాం డిజైన్ ఎంపికను సరళం చేసింది. 2024లో 26 శాతం ఇయర్ ఓవర్ ఇయర్ వృద్ధితో అమేజాన్ ఇండియా కోసం టాబ్లెట్స్ అత్యధిక వృద్ధి శ్రేణిని సూచిస్తున్నాయి. ద స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాం, కస్టమర్స్ అవసరాలకు భిన్నంగా పని చేయడం ద్వారా రూపొందించబడింది. ఇది కొనుగోలు అనుభవాన్ని ఎంతగానో పెంచింది, దాని స్పష్టత మరియు ఖచ్చితత్వం కోసం సాటిలేని ఫీనడ్ బ్యాక్ ను సంపాదించింది," అని జేబా ఖాన్, డైరెక్టర్, కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్, అమేజాన్ ఇండియా అన్నారు. "వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మరియు సాంకేతిక వివరణలలో లభించే వివిధ రకాల ఆప్షన్స్ ఎంచుకోవచ్చు అని చెప్పారు.

విచ్ఛిన్నకరమైన, అన్యాయమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించండి

ఆవాజ్ రౌండ్ టేబుల్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని ఆవాజ్ విశాఖ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ మీటింగ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ చట్టం రాజ్యాంగంపై, మైనారిటీల హక్కులపై దాడి చేస్తోంది. దేశ లౌకిక కూర్పును దెబ్బతీస్తూ, మతపరంగా చీలికలను పెంచుతున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ఎ.అష్రఫ్ అధ్యక్షత వహించగా ఇందులో ముస్లిం సంఘాల పెద్దలు, మసీద్ పెద్దల్కైన మున్నీరు, అహ్మద్‌ఖాన్, అబిద్ బేగం, ఎదీన్, మున్నీషాలతో పాటు సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్‌లు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ఈ రౌండ్ టేబుల్ మీటింగ్ ఈ క్రింది తీర్మానం చేసింది. గతంలో వున్న వక్ఫ్ చట్టం వక్ఫ్ఆస్తుల (ఇస్లామిక్ దానధర్మాలు) నిర్వహణకు సంబంధించి చట్టబద్ధమైన చట్రపరిధిని కలిగివుంది. ఆ ఆస్తుల సక్రమ నిర్వహణకు, రక్షణ హామీ కల్పిస్తోంది. మతపరమైన, దాతృత్వ సంబంధమైన ప్రయోజనాల కోసం వినియోగిస్తోంది. వక్ఫ్ ఆస్తుల క్రమబద్ధీకరణకు, వాటి దుర్వినియోగాన్ని, అనధికారిక విక్రయాలను నివారించేందుకు మార్గదర్శకాలను అందిస్తోంది. సవరించిన చట్టంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులు గత చట్టంలో పొందుపరిచిన ప్రాథమిక సూత్రాలకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ సవరణ ద్వారా బిజెపి ప్రభుత్వం ప్రజలను చీల్చడానికి ఉద్దేశించిన తన హిందూత్వ ఎజెండాను ముందుకు తెస్తోంది. ముస్లింలు విచ్చలవిడిగా భూములనుఆక్రమించుకోవడానికి గత చట్టాన్ని ఉపయోగించుకున్నారంటూ పదే పదే చెబుతోంది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ నుండి ముస్లిమేతరులను నిషేధించాలని ఇస్లామిక్ ఆదేశాలు వున్నప్పటికీ సవరించిన చట్టం ముస్లిమేతరులను వక్ఫ్‌బోర్డుల్లో చేర్చింది. ఇది, మతాన్ని ఆచరించుకునేందుకు ముస్లింలకు గల రాజ్యాంగ హక్కుపై దాడి చేయడమే. కనీసం ఐదేళ్ళుగా ముస్లిం మతాన్ని ఆచరిస్తున్నట్లు ముస్లిం రుజువు చేసుకోవడం తప్పనిసరి చేయడం ద్వారా సవరించిన చట్టం ముస్లింలను వేధించడానికి మార్గాన్ని సుగమం చేసింది. మసీదులు తదితరాల నిర్మా ణానికి అనేకమంది ముస్లిం యేతరులు కూడా సేవలందించారు. సవరించిన చట్టం కింద ఇక ఈ సోదర భావం, సౌభ్రాతృత్వం ప్రదర్శించడం సాధ్యం కాదు. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40ని రద్దు చేయడంతో ఆస్తుల స్వభావాన్ని నిర్ణయించేందుకు గల అధికారాన్ని వక్ఫ్ బోర్డు కోల్పోనుంది. వక్ఫ్ ఆస్తులు ప్రధానంగా నాలుగు కేటగిరీలుగా వుంటాయి. దస్తావేజుల ద్వారా వక్ఫ్ (డాక్యుమెంట్ చేయబడిరది), మౌఖిక ప్రకటన ద్వారా వక్ఫ్ (నోటి మాటతో ప్రకటన), వినియోగం ద్వారా వక్ఫ్ (సుదీర్ఘకాలంగా వినియోగం ద్వారా నెలకొల్పబడిరది), ప్రభుత్వం మంజూరు చేసిన భూములు. కొత్త సవరణల కింద, దేశంలోని మెజారిటీ వక్ఫ్ ఆస్తులను (నోటి మాట ద్వారా ప్రకటించినవి లేదా దీర్ఘకాలంగా వినియోగిస్తున్నవి) ఇక ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. వక్ఫ్ ఆస్తులు పెద్ద మొత్తంలో వున్న ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు ప్రతిపాదిత సవరణల ద్వారా ఈ ఆస్తులను లక్ష్యంగా చేసుకుని స్వాధీనం చేసుకునే పరిస్థితులను ఎదుర్కోవాల్సిఉంటుంది. వక్ఫ్ ఆస్తులను నిర్ధారించే అధికారాన్ని సర్వే కమిషనర్ నుండి ప్రభుత్వం నియమించిన రెవిన్యూ అధికారులకు బదిలీ చేయడం ద్వారా ఆరాధనా స్థలాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, వృత్తివిద్యా కేంద్రాలను స్వాధీనం చేసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుంది. తద్వారా వక్ఫ్ ఆస్తులపై పట్టును కేంద్ర ప్రభుత్వం మరింత పెంచుకోనుంది. దీర్ఘకాల వినియోగం ద్వారా చారిత్రకంగా వక్ఫ్ ఆస్తులుగా భావిస్తున్న వాటిని రిజిస్ట్రేషన్ చేయాలన్న కొత్త ఆదేశం వాటిని జప్తు చేయాలనే ప్రభుత్వ రహస్య ఎజెండాను బట్టబయలు చేస్తోంది. వక్ఫ్ ట్రిబ్యునల్‌కు గల అధికారాలను రద్దు చేయడం ద్వారా వక్ఫ్ బోర్డు తాను సేవలందించే కమ్యూనిటీకి దూరమైపోతుంది. ఈ సవరణల ద్వారా, ముస్లింల హక్కులను రద్దు చేయాలన్న తన ఎజెండాను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) ప్రత్యేక ఉద్దేశ్యాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. దేశ లౌకిక, ప్రజాతంత్ర కూర్పును పరిరక్షించేందుకు లౌకికవాదులు, ప్రజాస్వామ్య భావజాలం కలిగిన పౌరులందరూ ఈ విచ్ఛిన్నకరమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసం హరించాలని డిమాండ్ చేసేందుకు ఒక్క తాటిపైకి కలిసి రావాలని కోరింది.